విలీన గ్రామాల్లో తీరని సమస్యలు

- ఇబ్బందుల్లో ప్రజలు
- పట్టించుకోని అధికారులు



సారంగపూర్‌లో రోడ్డుపై పారుతున్న మురికి నీరు

నిజామాబాద్అర్బన్: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విలీనమైన గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదు. నగర విస్తరణలో భాగంగా గతంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి ముబారక్‌నగర్, గూపన్‌పల్లి, మాణిక్ భండర్, బోర్గం(కె), బోర్గం(పి) పాంగ్రా, ఖానాపూర్, కాలూరు, సారంగాపూర్ గ్రామాలు విలీనం అయ్యాయి. కానీ ఇప్పటికీ సరైన డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యం, రోడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు.

విలీన గ్రామాల వివరాలు

గ్రామం	జనాభా	ఓటర్లు	కుటుంబాలు
బోర్గాం(పి)	10,190	6,100	2,850
పాంగ్రా	8,650	4,250	1,625
గూపన్‌పల్లి	4,650	3,220	1,020
ఖానాపూర్	5,865	2,615	1,273
కాలూరు	2,984	1,982	873
ముబారక్‌నగర్	7,135	4,593	1,412
సారంగపూర్	4,015	2,166	905
బోర్గాం(కె)	2,500	1,600	405
మానిక్‌భండార్	5,650	3,400	620

నిధుల కేటాయింపులు అంతంతే..

నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన తొమ్మిది గ్రామాలకు నిధుల కేటాయింపు కూడా నామమాత్రంగానే ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కాలుర్, ఖానాపూర్, మాణిక్‌బండార్, బోర్గం(పి), ముబారక్ నగర్ ప్రాంతాలలో నేటికీ గ్రామ పరిస్థితే కొనసాగుతుంది. డ్రెయినేజీల నిర్మాణం, రోడ్ల నిర్మాణాలు జరగడం లేదు. కొన్నిప్రాంతాల్లో మాత్రమే డ్రెయినేజీలు, రోడ్లు రోడ్లు ప్రారంభించారు. మరి కొన్ని ప్రాంతాలలో వీధిలైట్లు, రోడ్డు సౌకర్యాలు కూడా లేవు. ముబారక్ నగర్, బోర్గం(పి), గూపన్‌పల్లి ప్రాంతాలలో రోజురోజుకు నూతన గృహాల సంఖ్య పెరుగుతోంది. అయినా ఆయా ప్రాంతాల్లో ప్రజలకు తగ్గట్లు సౌకర్యాలు అందుబాటులో ఉండటం లేదు. పలు కాలనీల్లో మురికినీరు రోడ్లపైనే ప్రవహిస్తున్నాయి. ఖాళీ ప్రాంతాలు, ఓపెన్ ప్లాట్లు మురికిగుంటలుగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఆయా కాలనీలపై ప్రత్యేక దృష్టిసారించాలని, సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి..

మా కాలనీలో రోజురోజుకు నివాస గృహాల సంఖ్య పెరుగుతోంది. కానీ అభివృద్ధి మాత్రం జరగడం లేదు. పలు కాలనీల్లో నేటికి రోడ్లు, డ్రెయినేజీలు అందుబాటులో లేవు. వర్షకాలం వస్తే బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంది. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి. చేయ్యలి కోరుతున్నం. –జయత్రం, లక్ష్మిప్రియ నగర్ కాలనీ

క్లుప్తంగా

కుక్కలతో జాగ్రత్తగా ఉండాలి



నిజామాబాద్‌నాగారం: కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ శానిటేషన్ ఇన్‌చార్జీ ఎంహెచ్‌వో సాజిద్‌అలీ విద్యార్థులకు సూచించారు. నగరంలోని విజయ్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఆయన పలు సూచనలు, సలహాలు అందించారు. కుక్కలను నేరుగా చూడకుండా పక్కన నుంచి వెళ్లిపోవాలన్నారు. అలాగే గుంపులు వచ్చిన సమయంలో ముందుగానే గమనించి రాయి, కర్రలు దగ్గర పెట్టుకోవాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే కుక్కల గురించి మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేయాలన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రభుదాస్, ప్రశాంత్, కరస్పాండెంట్ ప్రభాదేవి పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి



నిజామాబాద్ సిటీ: నర్సరీలలో పెంచుతున్న మొక్కలు ఎండవేడికి చనిపోకుండా సంరక్షించాలని ఎంపీడీవో మల్లేష్ తెలిపారు. నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం, ధర్మారం, ధర్మారం తండా, గాంధీనగర్ గ్రామాలలోని నర్సరీల్లా పెంచుతున్న మొక్కలను శుక్రవారం ఆయన పరిశీలించారు. జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన ప్రతి పనిని పూర్తి చేయాలని గ్రామ కార్యదర్శులను, సిబ్బందిని ఆదేశించారు. సర్పంచ్‌లు నగేష్, గంగారాం, అనూషా తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలోని జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో శుక్రవారం 'వాతావరణ మార్పు, ఆరోగ్య ప్రభావాలు'పై ముద్రించిన పోస్టర్లను డీఎంహెచ్‌వో సుదర్శనం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణంలో మార్పులు, తీవ్రమైన వేడి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎన్‌సీడీ డాక్టర్ రవితేజ, డెమో గంగాధర్, డీహెచ్ఈ వెంకటేశ్వర్లు, డీపీవో విశాల, ఎన్‌సీడీ వెంకటేష్, హెచ్ఈవో నాగరాజు పాల్గొన్నారు.

మహిళా హక్కులపై అవగాహన ఉండాలి



డిచ్‌పల్లి: రాజ్యాంగం కల్పించిన చట్టపరమైన హక్కులపై మహిళలందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బుజ్జి సూచించారు. మహిళల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని ఘన్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. గృహహింస, ఫోక్సో, నిర్భయ చట్టం, వరకట్న నిషేధిత చట్టంపై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు శారద, జ్యోతి, సవిత, నుస్రత్ రవూఫ్, సరిత, ఎంపీటీసీ సవిత పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా మహిళా మున్నూరుకాపు సంఘ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర మున్నూరుకాపు మహిళా సంఘం అధ్యక్షురాలు ఆకులలలిత శుక్రవారం వెల్లడించారు. జిల్లా కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొబ్బిలి ఇందిరా నర్సయ్య ఎంపికయ్యారు. అలాగే ఇతర కార్యవర్గాన్ని వెల్లడించారు. అనంతరం ఆకుల లలిత మాట్లాడుతూ.. మున్నూరుకాపు మహిళలందరూ అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు.

ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజీనామా

సుభాష్‌నగర్: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బురుగుల వినోద్ శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. ఈమేరకు ఆయన పార్టీ కార్యాలయ కార్యదర్శి కిషన్‌కు రాజీనామా లేఖను అందజేశారు. వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేస్తున్నానని, పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు.

వంటగ్యాస్ ధరలను తగ్గించాలి



మోపాల్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు..



జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో..



మల్లారంలో..

- బీఆర్ఎస్ నాయకుల డిమాండ్
- పలు మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టిన నేతలు

మోపాల్/సిరికొండ/నిజామాబాద్ సిటీ/జక్రాన్‌పల్లి/ధర్పల్లి: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో శుక్రవారం వారు ఖాళీ సిలిండర్లతో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అలాగే పలు మండలాల్లో రోడ్డుపైనే కట్టెలపై వంట చేసి నిరసన తెలిపారు. సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలని, లేనిపక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడిపై మోయలేని భారం..

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కోయేడి నర్సింలు డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ సామాన్యుడిపై మోయలేని భారం మోపుతున్నారని మండిపడ్డారు. ధరలు తగ్గించకపోతే టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..



ఖాళీ సిలిండర్లతో నిరసన తెలుపుతున్న నేతలు

ఖలీల్‌వాడి: నగరంలోని భాగ్యనగర్ చౌరస్తాలో శుక్రవారం వంట గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు ఖాళీ సిలిండర్లు, కట్టెల పొయ్యిలతో నిరసననిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, నగర ఇన్‌చార్జి ఓమయ్య మాట్లాడుతూ.. ప్రజలు చైతన్యవంతమై వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గేంతవరకు ఉద్యమించాలని కోరారు. నాయకులు రమేష్, అనిల్, సంతోష్‌గౌడ్, మహిపాల్, ఎల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించండి



నిరసన తెలుపుతున్న విద్యుత్‌శాఖ ఉద్యోగులు

నిజామాబాద్‌నాగారం: విద్యుత్‌శాఖ సిబ్బందికి వెంటనే పీఆర్సీ, ఈపీఎఫ్ టూ జీపీఎఫ్ ప్రకటించాలని జిల్లా జేఏసీ కన్వీనర్ రేంజర్ల బాలేశ్ కుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎదుట శుక్రవారం స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపుమేరకు విద్యుత్ ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 8నుంచి నిరాహార దీక్షలు ప్రారంభం అవుతాయని, పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలిరావాలని కోరారు. జేఏసీ నాయకులు రాజేందర్, 1104 అధ్యక్షులు, కోచైర్మన్ గంగాధర్, కోకన్వీనర్ తోటరాజశేఖర్, కాశీనాథ్ ఉన్నారు.

జిల్లా మహా సభలను జయప్రదం చేయండి



డిచ్‌పల్లి: మండల కేంద్రంలో ఈనెల 10న నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా మహాసభలు (జనరల్ కౌన్సిల్) సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య కోరారు. డిచ్‌పల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత మహాసభలో చేసిన తీర్మాణాలు, చేపట్టిన కార్యక్రమాలను కౌన్సిల్ సమావేశంలో సమీక్షిస్తారని తెలిపారు. రాబోవు రోజుల్లో రైతాంగ సమస్యలపై, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై సుదీర్ఘంగా చర్చిస్తామన్నారు. కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు హాజరవుతారని తెలిపారు. రైతు కూలీలు అధిక సంఖ్యలో హాజరై సభలను విజయవంతం చేయాలన్నారు. నాయకులు దేవస్వామి, సాయన్న, కిరణ్, విజయ్ పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

ఖలీల్‌వాడి: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. మూడు రోజుల సమ్మెలో భాగంగా శుక్రవారం అంగన్‌వాడీ ఉద్యోగులు, సీఐటీయూ నాయకులు పాత కలెక్టరేట్ నుంచి కొత్త కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. ఈసందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ఏడేళ్ల నుంచి టీఏడీఏలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, ఐసీడీఎస్ పీడీకి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని వారు తెలిపారు. అంగన్‌వాడీ ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవగంగు, స్వర్ణ, నాయకురాలు చంద్రకళ, మంగ, శివరాజమ్మ, రాజు సులోచన, గోదావరి, అంగన్‌వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

ప్రమాదకరంగా బ్రిడ్జి



నగరంలోని ఎల్లమ్మగుట్ట నుంచి వినాయక్‌నగర్‌కు వెళ్లే బ్రిడ్జి ప్రమాదకరంగా మారింది. లోలెవల్ బ్రిడ్జి కావడంతోపాటు ఇరువైపులా కల్వర్టు లేకపోవడంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. అలాగే బ్రిడ్జి ముందు భాగం రోడ్డు కొట్టుకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: చిత్రామిశ్రా, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్

ఫోన్ నంబర్: 78159 57047

ప్రజలను ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదు

- అర్హులకు వెంటనే డబుల్‌బెడ్‌రూం ఇళ్లు అందించాలి
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్ నగర్: అర్బన్ నియోజకవర్గంలోని ప్రజలను అర్బన్ ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేని ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అసమర్థుడని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ ఆరోపించారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో శనివారం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూంలు అందజేయాలని మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. డబుల్ బెడ్‌రూం కోసం దరఖాస్తు చేసుకున్న వారు, నిరుపేదలు శనివారం ఉదయం 10గంటలకు ధర్నాచౌక్‌లో ధర్నాకు తరలిరావాలన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. జిల్లా మంత్రి బీజేపీ నాయకులపై మాట్లాడిన మాటలను ఖండిస్తున్నామన్నారు. అర్బన్‌లో ఎమ్మెల్యే సోదరుడిపై వస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే మౌనం వీడాలన్నారు. నాయకులు, కార్పొరేటర్లు లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, లక్ష్మీనారాయణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతిరెడ్డి, కార్పొరేటర్లు పంచరెడ్డి ప్రవళిక, శంకర్, సుక్క మధు, వినోద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని గంగాస్థాన్ ఉత్తర తిరుపతి క్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామి మూడవ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా ఆలయంలో నిత్యహోమం, బలిహరణ, దశ కలశ స్నపన, చూర్ణోత్సవం, చక్రస్నానం వంటి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. ఆలయ ట్రస్టీ సంపత్‌కుమార్, అర్చకులు వేదాంతం నారాయణ భట్టాచార్యుల బృందం, భక్తులు పాల్గొన్నారు.

నగరంలో నేడు..

ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రయాణికుల సదస్సు

ఖలీల్‌వాడి: నిజామాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లోని ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో శనివారం ఉదయం 11గంటలకు ప్రయాణికుల సదస్సు నిర్వహించనున్నట్లు ఆర్ఎం ఉషాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ప్రయాణికులు పాల్గొని, ఆర్టీసీని పరిరక్షించడానికి, అభివృద్ధికి చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించాలని కోరారు. ఆసక్తి గల ప్రయాణికులు కార్యక్రమానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,850	వెండి (కిలో)	68,000
22 క్యారెట్స్	52,400	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	క్యాప్సికం	20	40
బెండకాయ	50	70	గాజరుగడ్డ	20	30
జీరకాయ	50	70	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
బీర్నిసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	30	50
పుదీనా	20	40			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1- బలగం,1.30,7.30
సార్- 4.30,10.20
స్క్రీన్-2- గ్రంథాలయం-1.35
గ్యాంగ్‌లీడర్-4.30
వినరో భాగ్యము విష్ణుకథ-7.20
ఇన్ కార్(తెలుగు)-10.10
స్క్రీన్-3- ఆర్గానిక్ మామ -హైబ్రిడ్ అల్లుడు - ,10.32,4.20,7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- వినరో భాగ్యము విష్ణుకథ-1.30
యాంటి-మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) - 7.20
బలగం-4.30 10.10
స్క్రీన్-2 - సార్-12.50,7.00
-ఆర్గానిక్ మామ -హైబ్రిడ్ అల్లుడు,3.50, 10.00
స్క్రీన్-3- గ్రంథాలయం-2.00
-ఇన్ కార్(తెలుగు)5.05
పఠాన్-హిందీ-7.15
వినరో భాగ్యము విష్ణు కథ- 10.30
స్క్రీన్-4- గ్యాంగ్‌లీడర్-11.50,6.20,9.40
సెల్ఫీ(హిందీ)-3.15

దేవి — సార్
నటరాజ్ — ఆర్గానిక్ మామ హైబ్రీడ్ అల్లుడు
లలితామహల్ — వాల్తేరు వీరయ్య
శ్రీదేవి — మిస్టర్ కింగ్స్
విజయ్ — బలగం

సంక్షిప్తం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని 9వ డివిజన్‌లో బీటీ రోడ్డు పనులను మేయర్ దండునీతూకిరణ్ ప్రారంభించారు. కార్పొరేటర్ సాయివర్ధన్, కాలనీవాసులు ఉన్నారు.

సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గాండ్ల రమ్యసత్యానంద్ ప్రారంభించారు. ఎంపీటీసీ సతీష్, ఉపసర్పంచ్ సత్యానంద్, రాజేందర్, రాజు, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నిజామాబాద్‌నాగారం: నగరంలోని మిర్చికంపౌండ్‌కు చెందిన వృద్ధుడు చింతల గంగాధర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో శ్రీలక్ష్మీచేయూత సేవా సమితి సభ్యులు శుక్రవారం వృద్ధుడికి రూ. ఆరువేల నగదును అందజేశారు. అధ్యక్షుడు రమణాచారి, లక్ష్మన్, అంజయ్య తదితరులు ఉన్నారు.

బాలికలకు కరాటే శిక్షణ



ధర్పల్లి (ఇందల్వాయి): మండలంలోని చంద్రాయన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో కరాటే తరగతులు ప్రారంభించినట్లు హెచ్ఎం శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. నెలరోజులపాటు తరగతులు కొనసాగుతాయని పేర్కొన్నారు.

విద్యార్థులకు దంతపరీక్షలు

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డాక్టర్ శ్రీనునాయక్ డెంటల్ ఆస్పత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు దంతపరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి మందులు, టూత్‌పేస్టులు అందజేశారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి



సిరికొండ: విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని నిజామాబాద్ ఆర్డీవో రవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో శుక్రవారం స్పోర్ట్స్ మీట్- 2023 నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తహసీల్దార్ గఫార్‌మియా, ఎంఈవో శ్రీనివాస్, ఎమ్మార్వై రాజగంగారం, ప్రిన్సిపాల్ నర్సయ్య పాల్గొన్నారు.